క్లుప్తంగా

నేడు పీవీఎల్ ప్రచారం

ఉండి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు గురువారం మండలంలోని కోలమూరు, ఉప్పులూరు, ఉణుదుర్రు, యండగండి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్నకు గిరిజనులు అండగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న

భీమవరం(ప్రకాశం చౌక్): గిరిజనలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. భీమవరం గాంధీనగర్‌లో జరిగిన గిరిజన ఆత్మీయ సమావేశంలో పెండ్ర వీరన్న పాల్గొని మాట్లాడుతూ గిరిజనులను సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధి, చైతన్యం చేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. భీమవరం నియోజవర్గం లోని ప్రతి గిరిజన కుటుంబం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన కులాల నాయకులు చింతపల్లి గురుప్రసాద్ , పార్టీ నాయకులు వాసర్ల ముత్యాలరావు,సాల అశోక్ కుమార్, గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

జగన్ వస్తేనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను)

ఆకివీడు: మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అధికారం చేపడితేనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. మండలంలోని చినకాపవరం శివారు రామయ్యగూడెం, దండగర్ర, మహాలక్ష్మీపురం ప్రాంతాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం కొనసాగాలన్నా సీఎం వైఎస్ జగన్ మళ్లీ అధికారం చేపట్టాల్సిందేనని అన్నారు. మీ ఓటుతోనే మీ పిల్లల భవిష్యత్ ఆధారపడి ఉందని తల్లిదండ్రులకు జెడ్పీటీసీ సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మి, అన్నవరం , పార్టీ నాయకులు అల్లూరి తమ్మిరాజు, కత్తుల శ్రీనివాసరావు, వానపల్లి భాస్కరరావు, నందమూరి సత్యవతి, పోలిశెట్టి కనకదుర్గ, వానపల్లి సాయిబాబు, పాతపాటి రామరాజు, మద్దాల వెంకటనారాయణ, పువ్వల శ్రీను, నాతిరెడ్డి సుబ్బారావు, శ్రీను, రమేష్, సాకా ఏలియ్య, శేఖర్, ఆమోస్, నక్కా పెద్దింట్లు, కిట్టప్ప, స్వామి, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం బాటిల్స్ స్వాధీనం

ఆకివీడు: కర్ణాటక రాష్ట్రానికి చెందిన రెండు ఫుల్ మద్యం బాటిల్స్‌ను అక్రమంగా తరలిస్తున్న శ్రీరామ్ బాలాజీ అనే వ్యక్తిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై బీ నాగబాబు చెప్పారు. కై కలూరు నుంచి రాజమండ్రికి మద్యం బాటిల్స్‌ను తీసుకువెళుతున్న బాలాజీ ఆకివీడు ఉప్పుటేరు వంతెన వద్ద చెక్‌పోస్టులో తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

భీమవరం: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని మున్సిపల్ కాలనీలో ట్రేడ్ యూనియన్ సభ్యులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయవాది వివి సుబ్బారావు, పీపీ ఎల్‌వి రంగారావు మాట్లాడుతూ కార్మిక చట్టాలపై అవగాహన, కార్మికులు వారి కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అందించే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చెల్లబోయిన రంగారావు, ఎం కమల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

భీమవరం: వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ చలివేంద్రాన్ని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం అభినందనీయమని భీమవరం డీఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) అన్నారు. బుధవారం కళాశాల గ్రౌండ్‌గేటు వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కొత్తపల్లి శివరామరాజు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కటికల పల్లారావు, సీతారామరాజు, ఉపాధ్యక్షుడు త్యాగరాజు, బొండా రాంబాబు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, నర్సింహారాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

- చంద్రబాబు కూటమికి ఓటు అడిగే హక్కు లేదు
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



అనాకోడేరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, చిత్రంలో నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల



భీమవరం టౌన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం అర్బన్: రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కొమరాడ, అనాకోడేరు, ఎల్‌వీఎన్ పురం, గొల్లవానితిప్ప గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత 58 నెలలో సంక్షేమ పథకాలు ద్వారా కుటుంబంలో ప్రతి ఒక్కరికి మేలు చేకూరే విధంగా లబ్ధి చేకూర్చారన్నారు. దీంతో ప్రతి కుటుంబం రూ. 50 వేలు నుంచి 10 లక్షలు వరకు లబ్ధి చేకూరిందన్నారు. సుమారు రూ. 2 లక్షల 70 వేల కోట్లు లబ్దిదారుల ఖాతాల్లోకి అవినీతి అక్రమాలకు తావు లేకుండా జమ చేశారన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 16 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా పోర్టులు హార్బర్లు, 17 మెడికల్ కళాశాలలు, భోగాపురం ఎయిర్‌పోర్టు తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. గ్రామగ్రామాన సచివాలయాలు ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు నిర్మించారన్నారు. చంద్రబాబు 2014లో ఎన్నికలలో 650 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జిల్లా కేంద్రం కోసం అందివచ్చిన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేశారని జిల్లా కేంద్రం రావడానికి ఎన్నో కష్టాలు పడ్డారని ఇప్పుడు మన ప్రాంతంలో భూముల ధరలు పెరగడంతో పాటు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంతోపాటు ఇతర జిల్లా కేంద్రాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, జెసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్‌లు జుత్తిగ కనకదుర్గా ప్రసాద్, కేతా నాగబాబు, చిల్లే వెంకటేష్, ఎంపీటీసీలు వీరవల్లి శ్రీనివాస్, మైనపు వెంకటేశ్వర్లు, అల్లూరి రవికుమార్ రాజు, పెచ్చెట్టి సత్యనారాయణ, పెచ్చెట్టి పవన్ కుమార్, గుద్దటి వెంకట రామారావు, పెనుమాల నరసింహస్వామి, మద్దాల రమణ, రాట్నాల వీర వెంకట సత్యనారాయణ, బేతాళ సంతోష్, రాట్నాల నాగేశ్వరరావు, పాడపాటి థామస్, మద్దా సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మరో అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తాను..

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దానని మరో అవకాశం ఇస్తే భీమవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలుపుతానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం భీమవరం పట్టణంలోని 36, 37, 38, 39 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లోని ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికి నీరాజనాలు పట్టారు. వార్డుల్లోని ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో భీమవరం పట్టణాన్ని దాదాపు రూ.130 కోట్లతో కేవలం 58 నెలలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పట్టణంలో ఏ వార్డుకు వెళ్లిన అభివృద్ధి చేసిన సీసీ రోడ్లు , డ్రైయిన్లు అభివృద్ధికి నిదర్శనంగా కనిపిస్తున్నాయన్నారు. భీమవరం పట్టణానికి సంబంధించి 35 ఏళ్ల తర్వాత నూతన మాస్టర్ ప్లాన్‌ను సీఎం జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో తీసుకువచ్చిన ఘనత తనకు దక్కిందన్నారు. అలాగే యనమదుర్రు డ్రైయిన్‌పై మూడు వంతెనలకు సంబంధించి అప్రోచ్‌రోడ్లు కోసం రూ.36 కోట్లు కూడా ప్రభుత్వం విడుదల చేయగా టెండర్ ప్రక్రియ నడుస్తున్న దశలో ఎలక్షన్ కోడ్ రావడంతో నిర్మాణ పనులు ప్రారంభించలేదన్నారు. ఈ ఎన్నికలలో మరోసారి విజయం సాధించి భీమవరంలో మిగిలిన కొన్ని శాశ్వత అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసే విధంగా ప్రజలు తనకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రక్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, తోట భోగయ్య, ఏఎస్ రాజు, అభిరూచి రఘు,రేవురి గోగురాజు,చెన్ను చంటి, కొల్లి ప్రసాద్, పిప్పళ్ల నాని, నందమూరి ఆంజనేయులు, చిగురుపాటి సందీప్, చెల్లబోయిన సూర్యప్రకాష్, రాజేష్ ఖాన్నా, యడ్ల పుష్పా, శివగణేష్, పెన్నాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు
- కాళ్ల మండలంలో ఎన్నికల ప్రచారం



పెదకాపవరం గ్రామ పెద్ద కట్రెడ్డి కుసుమేశ్వరరావు ఆశీస్సులు పొందుతున్న పీవీఎల్



కాళ్ల మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పీవీఎల్

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇస్తే నూటికి నూరుశాతం అమలు చేస్తారని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం కాళ్లకూరు, జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అడుగడుగునా మహిళలు రోడ్లపైకి వచ్చి పీవీఎల్‌కు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో అన్ని హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అమలు చేయలేని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయడం జగన్‌మోహన్‌రెడ్డికి తెలియదన్నారు. కానీ అమలు చేయలేని హామీలతో ప్రజలను మోసగించేందుకు మళ్లీ చంద్రబాబు కూటమి సిద్ధమయ్యారని, వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు కుటిల యత్నాలు చేస్తున్న చంద్రబాబు అండ్ కోను ప్రజలు తరిమి కొట్టడం ఖాయమన్నారు. సంక్షేమ పాలనకు ప్రజలంతా మద్దతు తెలుపుతున్నారని స్పష్టం చేశారు. ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని పీవీఎల్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా తనను, నర్సాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమాల్లో క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ మెడిద జాన్సన్, గూడూరి జగదీష్, ఉండి, ఆకివీడు ఏఎంసీ చైర్మన్లు శేఖరసూల్ బేబీ, వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గణేశ్వరాంబాబు, రుద్రరాజు వెంకట రామకృష్ణంరాజు, కటారి లక్ష్మీపతిరాజు, ముదుండి సురేష్, కొండేటి శివకుమార్, వేగేశ్న విజయరామరాజు, నడింపల్లి ప్రదీప్‌రాజు, దండు వెంకట కృష్ణంరాజు, గంట ఆనందరావు, దాట్ల శ్రీనివాసరాజు, చిన్నాపరపు రాంబాబు, దాట్ల బాపిరాజు, పడమటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పీవీఎల్‌కు మెండుగా పెద్దల ఆశీస్సులు

ఆకివీడు: ఉండి అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజుకు నియోజకవర్గంలోని పెద్దల ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. పలు గ్రామాల్లోని గ్రామ పెద్దలతో పాటు, సీనియర్ నాయకుల్ని, వృద్ధుల్ని పీవీఎల్ కలిసి వారి ఆశీస్సులు పొందుతున్నారు. పెదకాపవరం గ్రామ పెద్ద కట్రెడ్డి కుసుమేశ్వరరావును బుధవారం పీవీఎల్ కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కుసుమేశ్వరరావు మాట్లాడుతూ పీవీఎల్ అందరికీ అందుబాటులో ఉంటారని, నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన సమితి అధ్యక్షుడు పీవీఎల్.తిమ్మరాజు కుమారుడిగా ఆయన వారసత్వాన్ని నిలబెడుతున్నారని చెప్పారు.

ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం బూటకం



11వ వార్డులో ప్రచారం చేస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి

ఆకివీడు: ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని స్థానిక నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి పిలుపునిచ్చారు. స్థానిక 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ దొడ్డి జగదీష్ ఆధ్వర్యంలో బుధవారం ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ టీడీపీ కూటమి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ చేస్తున్న వాగ్దానం బూటకమన్నారు. ఉచిత ప్రయాణంతో ఆటోవాలల కడుపులు కొట్టినట్లేనని విమర్శించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల వైపు జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని చెప్పారు. కార్యక్రమంలో గేదల అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, రాజీనామా చేసిన పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీకి ప్రజలు గుణపాఠం చెబుతారు



ఉండిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, పార్టీ నేతలు

ఉండి: గత కొన్నేళ్లుగా మాయమాటలతో గెలుస్తున్న టీడీపీకి ఈసారి ప్రజలు తగిన గుణపాఠం చెబతారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి అన్నారు. బుధవారం ఉండి కాపులపేట, కాళింగపేట తదితర ప్రాంతాల్లో వైస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇకనుంచి ఉండి టీడీపీకి కంచుకోట అనుకోవడం పొరపాటేనని అన్నారు. ఎందుకంటే టీడీపీ అబద్ధపు వాగ్దానాలతో మోసం చేస్తుందనే విషయాన్ని ప్రజలను గుర్తించారని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరికీ వైఎస్ జగన్ చేసిన మేలు వైఎస్సార్‌సీపీకి విజయాన్ని తెచ్చిపెడుతుందని అన్నారు. సంక్షేమ పాలన కోసం ప్రజలంతా తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమతం సౌజన్యబెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, గ్రీవెన్స్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, గలావిల్లి ధనుంజయ, కరిమెరక శివనాగరాజు, కరిమెరక మల్లిఖార్జున, గిరడ రమణశ్రీను, అంగర రాంబాబు, రాయి సతీష్, శేషాద్రి శ్రీను, సూరవరపు వెంకటాచార్యులు, గెద్దా భోగేశ్వరరావు, అంగర గెద్దా భోగేశ్వరరావు, కెల్లా రవికుమార్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



భీమవరంలో గ్రంధి శ్రీనివాస్ సతీమణి సత్యరాణి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



ఆటో యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ



17వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి గ్రంధి శ్రీనివాస్‌నే ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని భీమవరం 17వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌ఛార్జ్ ఆకొండి రాంబాబు పిలుపునిచ్చారు. 17వ వార్డులో రాంబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్ ను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని రాంబాబు కోరారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమికి సరైన బుద్ధి చెప్పాలి

భీమవరం: వైఎస్సార్ టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను బుధవారం భీమవరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర కార్యదర్శి యింటి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్మికుల పక్షపాతన్నారు. వాహన మిత్ర ద్వారా ఆటో డ్రైవర్స్‌కు ఏటా రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మహిళలకు ఉచిత బస్ పథకం తీసుకొచ్చి ఆటో కార్మికుల కుటుంబాల పొట్టకొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. దీనిని గమనించి ఆటో కార్మికులంతా ఈనెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతిచ్చి కూటమికి బుద్ధి చెప్పాలని సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో మారోజు గణేష్, పంపన గోపి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

భీమవరం: భీమవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ క్షణం తీరిక లేకుండా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే ఆయనకు మద్దతు శ్రీనివాస్ సతీమణి సత్యవాణి భీమవరం పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డులో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేదూరి లలితకుమారి, కొయ్యే సరోజిని, యర్రంశెట్టి భవానిజ్యోతి, ముత్యాల రత్నకుమారి, ఉన్నమట్ల సునీత, కారెం సురేఖ, బోనం శిరీష, ఎం అమ్ములు, నల్లం రాంబాబు, రామాయణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన



ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పిస్తున్న రిటర్నింగ్ అధికారి, జేసీ సీవీ ప్రవీణ్‌ఆదిత్య

ఉండి: ఈవీఎంల పనితీరుపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు అవగాహన కలిగి ఉండాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య అన్నారు. బుధవారం భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉండి నియోజకవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు ఈవీఎంల పనితీరుపై రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియపై ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకుడు ఎల్ నిర్మల్‌రాజ్ సమక్షంలో అవగాహన కల్పించారు. అలాగే నియోజకవర్గానికి 239 బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రోల్ యూనిట్‌లు, వీవీ ప్యాడ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిని ర్యాండమైజేషన్ ప్రక్రియలో పరిశీలించామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం: పట్టణంలోని ఉండి 220/132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రం మరమ్మత్తుల నిమిత్తం 2వ తేది గురువారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈ.ఈ) పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. భీమవరం మున్సిపాలిటీ, పాలకోడేరు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉండి: ఎన్నార్పీ అగ్రహారంలోని 220, 132, 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం గురువారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఉండి, కాళ్ల, ఆకివీడు మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ తెలిపారు.

మద్యం అక్రమాలపై సమాచారం ఇవ్వండి

ఉండి: సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా మద్యం అక్రమ నిల్వలు, సరఫరా, బెల్టుషాపులు వంటివాటిపై ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని జిల్లా మద్యనిషేధ అబ్కారీ అధికారి ఆర్ గౌరీశ్వరరావు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా కోరారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యంపై ఎక్సైజ్, ఎస్ఈబీ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది తనిఖీల్లో ఎస్ఈబీ 887 కేసులు నమోదు చేసి 887 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.41.66 లక్షల విలువైన 13223 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మద్యం సరఫరా చేస్తున్న వాహనాలకు జీపీఎస్ డివైస్ అమర్చి దానిని కంట్రోల్ చేస్తున్నట్లు తెలిపారు. మద్యం అక్రమాలపై జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, ప్రజలెవరైనా 94914 20699 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

ఘనంగా మేడే వేడుకలు



మేడే వేడుకల్లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): నేను కూడా మీలాంటి కార్మికుడినేనని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మేడే సందర్భంగా బుధవారం భీమవరం తాపీ పనివారి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, నర్సాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. గూడూరి ఉమాబాల మాట్లాడుతూ కార్మికులు కష్టపడితేనే అన్ని రంగాలు బాగుంటాయన్నారు. ఈకార్యక్రమంలో తోట భోగయ్య, తాపీ పనివారి సంఘం గౌరవ అధ్యక్షులు చెన్నంశెట్టి నాగేశ్వరరావు, గౌరవ కన్వీనర్ వంకా వీరాస్వామి, అధ్యక్షుడు మెల్లా సత్యనారాయణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు..

భీమవరం: పట్టణంలో బుధవారం మేడే వేడుకలను వివిధ కార్మికల సంఘాలు ఘనంగా నిర్వహించాయి. కార్మిక జెండాలను ఆవిష్కరించి, పట్టణంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీలపు శ్రీను, బి సత్యనారాయణ, రెల్లి రాము, పాలా త్రిమూర్తులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల సేవా కార్యక్రమాలు అభినందనీయం

భీమవరం: కార్మిక సంఘాలు సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని భీమవరం కార్మికశాఖాధికారిణి ఎ లక్ష్మి అన్నారు. బుధవారం మేడే సందర్భంగా భీమవరంలో మోటార్ సైకిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బందెల హనుమంతరావు, ఉపాధ్యక్షుడు ముమ్మన విజయ్‌కుమార్, కోశాధికారి బురిడి సత్యవరప్రసాద్, తోట కిరణ్, గాంధం వీరభద్రరావు, గెద్ద రామారావు, నిమ్మల వెంకట్రావు, పి లక్ష్మణరావు పాల్గొన్నారు.

పాలకోడేరు: మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపట్టాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్వి గోపాలన్ పిలుపునిచ్చారు. పాలకోడేరులో మేడేను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ మండల అధ్యక్షురాలు సాలిమట్ల లారెన్ కుమారి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్ ఆస్తీయ, కలిదిండి గోపాల రాజు, పి జాస్మిన్ పాల్గొన్నారు.

ఆకివీడు: కార్మిక దినోత్సవాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 20 ప్రాంతాల్లో కార్మిక జెండాను ఎగురవేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు బీ.బలరామ్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి 8 గంటల పని దినాన్ని ఎన్నో త్యాగాలతో సాధించుకున్నారన్నారు. ఈ సమావేశంలో షేక్ వలీ, జి.ధనుష్, సాకా కిసింజర్ పాల్గొన్నారు.